# రాగాలమాలతో రంజింపజేసిన ధాతుసమ్మేళనం

కల్చరల్ కంట్రిబ్యూటర్)

విశాఖపట్నం, జులై 27 (న్యూస్ టుడే): 'శృతిలయ' సాంస్కృతిక సంస్థ మంగళవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో చక్కని కార్యక్రమం ఏర్పాటుచేసింది. ఈ కార్యక్రమం మొదటిభాగంలో స్టీల్ ప్లాంట్ ఏరియా ఢిల్లీ పబ్లిక్‌స్కూలు విద్యార్థులు సుమారు 57 మంది మరో 9 మంది వాద్యకళాకారుల బృందంతో కలసి 'ధాతుసమ్మేళనం' అనే క్లాసికల్ సింఫనీతో వీనుల విందు చేశారు. శృతిలయ వ్యవస్థాపకులు ఎ. సత్యవిశాల్ సంగీత దర్శకత్వంలో ఆర్. రత్నమాల (వయోలిన్స్), కె.ఎస్. జాన్ (ఫ్లూట్), మహ్మద్ పర్వీజ్(గిటార్), ఎం. రవి, కాంతిలాల్ (మృదంగం) ప్రభృతులు వాద్యసహకార మందించారు.

## అందచందాలతో అలరించిన నర్తనం

తర్వాత భరత కళాప్రపూర్ణ వెంపటి చినసత్యం నెలకొల్పిన కూచిపూడి కళాక్షేత్రం కళాకారుల నృత్యం నేత్ర పర్వమయ్యింది. ప్రిన్సిపాల్ హరిరామమూర్తి నృత్యరూప కల్పనలో ప్రదర్శించిన ప్రతిఅంశం ప్రేక్షకుల మన్ననలు పొందాయి. నృత్య, నృత్తాల్లో కళాకారుల చూపిన ప్రతిభ కూచిపూడి నృత్యంలోని సౌందర్యానికి దర్పణం పట్టింది. ముఖ్యంగా కూరాడ పర్వతవర్ధిని, నీలిమ, రాజ్యలక్ష్మి, శృతి ప్రదర్శించిన 'అప్సరసలు', సౌమ్య, బేబీకావ్యాలను కూడాకలుపుకొని పరమపురుషుడు (రాగమాలిక) అన్నమాచార్య అంశాలు, వర్ధిని, వి. జగన్నాథరావు ప్రదర్శించిన వినాయకస్తుతి, పి. లాలిత్‌కుమార్‌గుప్తా, నీలిమ ఆవిష్కరించిన జతిస్వరం (అఠాణా రాగం) అంశాలు కార్యక్రమాన్ని కనువిందుచేశాయి. అలాగే కాకర్లపూడి నీలిమ ప్రదర్శించిన 'మరకత మణిమయ' (రాగమాలిక) అంశంలో పళ్ళెంపైచేసిన శుద్ధ నృత్తం, భావానుగుణ అభినయం అరవిరిసిన అందంలా సాగింది. కళాభారతి నృత్యాలయ నర్తకి జి. కృష్ణశ్వేత, కుమార్‌గుప్తా వ్యాఖ్యానం చేశారు. హరిరామమూర్తి (నట్టువాంగం), బి. వరహాలు (గానం), కాంతిలాల్ (మృదంగం), టి. అచ్యుతరావు (వేణుగానం), ఎ. సత్యవిశాల్ (వయోలిన్) అందించిన గాత్రవాద్య సహకారం ప్రదర్శనని రసవంతం చేశాయి.

ఈ సందర్భంగా జరిగిన సభాకార్యక్రమంలో విశాఖ మ్యూజిక్ అండ్ డాన్స్ ఆకాడమీ అధ్యక్షులు సి.ఎస్.ఎన్. రాజు, ఉక్కునగరం ఢిల్లీ పబ్లిక్‌స్కూలు ప్రిన్సిపాల్ డాక్టర్ అగస్టిన్ ఇజాక్ ప్రియాతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వంశీ ఆర్ట్ థియేటర్స్ ఇంటర్నేషనల్ ఛైర్మన్ ఆచార్యులు ఎ. రామలింగశాస్త్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్తకుల ప్రతికదలిక లయబద్ధంగా వున్నప్పుడే ప్రేక్షకులకు కార్తీక పున్నమివెన్నెలలో విశ్రాంతి తీసుకుంటున్న అనుభూతి కల్గుతుందన్నారు. డాక్టర్ వెంపటి చినసత్యం బాణీలో లాస్యం హృద్యంగా తొణికిసలాడుతుందని, ఆ సంప్రదాయాన్నే ఆయన శిష్యుడు హరిరామమూర్తి కూడా కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. తర్వాత కళాకారులకు పుష్పగుచ్ఛాలందించారు. వెల్‌కం గ్రూప్‌కి చెందిన గ్రాండ్‌బే ఎఫ్